# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
శనివారం
16-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## వద్దిరాజుకు శుభాకాంక్షలు



వివరాలు 02లో..

# మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో

### పోటెత్తిన బీజేపీ కార్యకర్తల సందోహం

### అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రధాని

- 1.3 కిలోమీటర్ల పొడవునా పూల వర్షం
- మోదీ నినాదాలతో దద్దరిల్లిన పరిసరాలు
- ప్రసంగించకుండానే కార్యక్రమం ముగింపు
- తెలంగాణలో లోక్‌సభ ప్రచారం షురూ
- నేడు నాగర్‌కర్నూల్‌లో ప్రధాని సభ



**హైదరాబాద్/మల్కాజిగిరి-కెరటం న్యూస్-మార్చి 15:** దక్షిణాదిలో బీజేపీ అత్యధికంగా ఆశలు పెట్టుకున్న తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దేశంలోకెల్లా అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గమైన మల్కాజిగిరిలో పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు. మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్‌రోడ్డు వరకు 1.3 కిలోమీటర్ల మేర మిగతా 2లో..

# కవిత అరెస్ట్



### ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేసిన ఈడీ.. ఢిల్లీకి తరలింపు

- కవితతో పాటు సిబ్బంది ఫోన్ల స్వాధీనం
- లోపలికెవరూ రాకుండా కేంద్ర బలగాల పహారా
- మధ్యాహ్నం 1.30 నుంచి తనిఖీలు, విచారణ..
- సాయంత్రం 5.20 గంటలకు అరెస్ట్
- అరెస్టుకు కారణాలతో 14 పేజీల సమాచారం
- అరెస్ట్ సమయంలో కేటీఆర్, హరీశ్‌రావు ముఖ్య నేతలు
- శ్రేణుల నిరసన.. మోదీ వ్యతిరేక నినాదాలు
- ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ కేటీఆర్ ప్రశ్న
- బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ
- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్‌ఎస్ పిలుపు

**కెరటం న్యూస్, హైదరాబాద్, మార్చి 15:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం అనూహ్య పరిణామాల మధ్య ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. లిక్కర్ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో పీఎంఎల్‌ఏ యాక్ట్ ప్రకారం అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఊహించని విధంగా శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఈడీ బృందం సుమారు నాలుగు గంటలపాటు కవిత నివాసంలో సోదాలు నిర్వహించిన అనంతరం ఆమెను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో తనపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దంటూ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణలో ఉన్నందున.. ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉండదని, ఈడీ బృందం సోదాలు మిగతా 2లో..

# నేడే షెడ్యూల్

### మధ్యాహ్నం 3గంటలకు లోక్‌సభ షెడ్యూల్

- ఆంధ్ర, ఒడిసా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీలకూ..
- 4-5 దశల్లో పార్లమెంటు పోలింగ్?
- ఏపీ, అరుణాచల్, సిక్కింలకు ఒకేసారి.. ఒడిసాకు 4 విడతల్లో జరిగే అవకాశం
- దేశవ్యాప్తంగా ఈసీ పర్యటనలు
- ఎన్నికలపై కసరత్తు, సమీక్ష
- షెడ్యూల్ ప్రకటించగానే అమల్లోకి ఎన్నికల కోడ్
- తెలుగు రాష్ట్రాల్లో వచ్చే నెలాఖరులో పోలింగ్!




**కెరటం న్యూస్, న్యూఢిల్లీ, మార్చి 15:** సార్వత్రిక ఎన్నికల సమరం తొలిఘట్టం శనివారం మొదలవుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్, ఒడిసా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనుంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలో ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, కొత్త కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సంధూలతో కూడిన పూర్తిస్థాయి ఎన్నికల కమిషన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సందర్భంగా ఎన్నికల తేదీలను వెల్లడిస్తుంది. ఆంధ్ర, తెలంగాణల్లో మిగతా 2లో..



### పంటలు నష్టపోయిన రైతులకు

# పదివేల పరిహారం

- కాంగ్రెస్ రాగానే కరువు రాక
- రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు
- వ్యవసాయాన్ని అథఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్

**కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి15:** కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. మిగతా 2లో..



### హైద్రాబాద్ పబ్లిక్ స్కూలులో

## యస్.సీ.విద్యార్థుల ఎంపిక ప్రక్రియ

వివరాలు 02లో..

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు

కెరటం న్యూస్ హైద్రాబాద్ :

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టీఎన్జీవో మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు పరిటాల సుబ్బారావులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత రవీందర్ రెడ్డి, సుబ్బారావులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించారు.

## నూతన వధువుకు ఆశీర్వాదం

కెరటం న్యూస్ మధిర ప్రతినిధి:

ఈరోజు మధిర మండలం రాయపట్నం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొళ్ళఉద్దండయ్య నాగేంద్రమ్మ ల కుమార్తె .సత్యవతి ,ప్రతానానికి హాజరై నూతన వధువు నీ ఆశీర్వదిస్తున్న మధిర మండల కాంగ్రెస్ నాయకులు. బొమ్మ కంటి హరిబాబు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి గాంధీ పద మండల అధ్యక్షులు బోడెపూడి గోపీనాథ్. సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు. నిడమానూరి వంశీ. పులి బండ్ల చిట్టిబాబు. చెరుకూరి నాగార్జున. అల్లడి గోపాలరావు. ఆదిమూలం శ్రీనివాస్. పగిడిపల్లి డేవిడ్. అంబర్పేట రామారావు. సంపసాల రామకృష్ణ కోట డేవిడ్. మైలవరపు చక్రి తదితరులు పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించినారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

కెరటం న్యూస్ కొణిజర్ల :

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు డి.అబ్రహం కోరారు. శుక్రవారం నాడు తనికెళ్ల ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ పరీక్షల సామాగ్రిని సమకూర్చింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్రహం మాట్లాడుతూ పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ విద్యారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయమని,గతంలో పాఠశాలకు కుర్చీలు అందించారని ,అంతేకాకుండా పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు జ్ఞాపికలు అందించారని తెలిపారు. విద్యార్థులు పదవతరగతి లో మంచి ఫలితాలు సాధించటం ద్వారా గ్రామానికి మంచిపేరు తీసుకొనిరావాలని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య కోరారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఖజానా అధికారి పసుమర్తి సుధాకర్ రావు ,గ్రామానికి చెందిన పి.శంకరరావు, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాగర్ ,చంద్రశేఖర్, జకీరా బేగం ,యస్ వియన్ మూర్తి ,జనార్దన్ రావు ,సురేష్ కుమార్ ,రాజరత్నం ,నాగమణి ,లక్ష్మీ ప్రియ ,వెంకటేశ్వరరావు, ఆర్ వి సావిత్రి ,ప్రభాకర్ ,కె సునీత ,యస్ సునీత ,నూర్జహాన్ బేగం ,జగన్మోహనరావు ,సుభాషిణి ,విద్యార్థులు పాల్గొన్నారు.



## మధిరలో ఘనంగా ఎంపీ నామ జన్మదిన వేడుకలు

కెరటం న్యూస్ మధిర ప్రతినిధి:

వినాయకుడి గుడి లో పూజ కార్యక్రమం అనంతరం పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి నామా నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీ ఆర్ ఎస్ లోక్ సభ పక్షనేత నామ నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా మధిర లో %దీ=ూ% పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా మధిర పట్టణం లోని వినాయకుడి గుడి లో, జమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో ఎంపీ నామ పేరున పూజ కార్యక్రమం చేపించి మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మండల ,పట్టణ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణప్రసాద్ ,పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, రంగిశెట్టి కోటేశ్వరారావు, చావా వేణు, కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, జెవి రెడ్డి, కోటారి రాఘవరావు, గద్దల రాజా, గద్దల నాని, వేల్పుల శివ, కపిలవాయి జగన్, బత్తుల శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, పరిసా శ్రీనివాసరావు, అబ్దుల్ కూరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ప్రకటనపై హర్షం

కెరటం న్యూస్ మధిర :

ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ప్రకటించినందున మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన కమ్మ సంఘం ఆచార్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్పొరేషన్ వలన కమ్మ కులానికి చెందిన వెనకబడిన విద్యార్థులకు, యువకులకు, మహిళలకు పెద్ద ఎత్తున లాభం చేకూరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట పూర్ణచంద్రరావు, కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ, పులిభండ్ల చిట్టిబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి, సూర్యదేవర కోటేశ్వరరావు, చెరుకూరి నాగార్జున, మాగం ప్రసాదు, మువ్వా వెంకయ్య బాబు, కోట డేవిడ్, మార్నిడి పుల్లారావు కమ్మ సంఘానికి చెందిన పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ పబ్లిక్ స్కూలులో యస్.సీ.విద్యార్థుల ఎంపిక ప్రక్రియ

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్స్, రామాంతపూర్ మరియు బేగంపేట పాఠశాలలందు 2024–25 విద్యా సంవత్సరములో మొదటి తరగతి నందు ప్రవేశం కొరకు ఎంపిక ప్రక్రియ తేది:15.03.2024 న శ్రీ మధుసూదన్ నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారి అధ్యక్షతన నిర్వహించబడినది. మొత్తం (24)మంది యస్.సి. విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా లాటరి ప్రక్రియ ద్వారా (02) యస్.సి. విద్యార్థులను ఎంపిక చెయబడినది. ఈ క్రింద విద్యార్థినులు ఎంపిక కాబడినారు. 1.బూరుగు ఆధ్య మెహ్రా తండ్రి శేఖర్, మునగల (గ్రామం), మదిర (మండలం), ఖమ్మం జిల్లా 2.కొండమేడి అనన్య తండ్రి ఉపేందర్ రావు, పమ్మి (గ్రామం), ముదిగొండ (మండలం), ఖమ్మం జిల్లా. ఈ కార్యక్రమం లో, కే.సత్యనారాయణ, ఉపసంచాలకులు, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, ఖమ్మం, విద్యార్థులు తల్లి, తండ్రులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో మోదీ రోడ్‌షో..



(మొదటి పేజీ తరువాయి..)

అట్టహాసంగా సాగిన ఈ రోడ్ షోలో అడుగడుగునా పూల వాన కురిపిస్తూ బీజేపీ శ్రేణులు, అభిమానులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. మీర్జాలగూడ నుంచి పీవీఎన్ కాలనీ, సాయిరాం థియేటర్, వెంకటేశ్వర నగర్ మజీద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీ పార్క్ మీదుగా మల్కాజిగిరి చౌరస్తా వరకు రోడ్ షో సాగింది. ప్రధాని వెంట రోడ్‌షోలో ఈటల రాజేందర్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉన్నారు. సాయంత్రం 5.42 గంటలకు బేగంపేటలో దిగిన మోదీకి ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఏ.వీ.రెడ్డి స్వాగతం పలికారు. రోడ్డు మార్గంలో 6.16 గంటలకు మీర్జాలగూడ వచ్చిన ప్రధానిని చూడగానే మోదీ.. మోదీ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. దారి పొడవునా ఏర్పాటు చేసిన 60 స్వాగత వేదికల గుండా ఓపెన్ టాప్ జీపులో అభివాదం చేస్తూ మోదీ రోడ్ షోలో ముందుకు సాగారు. మల్కాజిగిరి చౌరస్తాలో ప్రధాని మాట్లాడతారని అంతా భావించారు. అయితే, ఆయన ప్రసంగం లేకుండా కేవలం అభివాదం చేస్తూ వెళ్లిపోవడంతో పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయి. సుమారు యాభై నిమిషాల పాటు సాగిన రోడ్ షోతో పరిసర ప్రాంతాలన్నీ బీజేపీ శ్రేణులతో కిక్కిరిసి పోయాయి. ప్రధాని రాక సందర్భంగా కళాకారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశర్‌రెడ్డి రోడ్ షోలో పాల్గొన్నారు.

**నేడు నాగర్ కర్నూల్‌లో మోదీ సభ**

నాగర్‌కర్నూల్: పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ.. నాగర్‌కర్నూల్‌లో శనివారం జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఇందు కోసం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన సభా స్థలిని సిద్ధం చేస్తున్నారు. ఉదయం 10.45 గంటలకు నాగర్‌కర్నూల్ చేరుకోనున్న ప్రధాని.. గంట పాటు అక్కడ ఉంటారు.



# కవిత అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించి ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని వెళ్తారని అంతా భావించినా.. అందుకు భిన్నంగా జరిగింది. ఈడీ అధికారులు కవిత నివాసంలోకి ప్రవేశించిన వెంటనే ఆమెతోపాటు ఇంట్లోని సిబ్బంది ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడంతో లోపల ఏం జరుగుతుందనే విషయం బయటకు వచ్చేందుకు కొంత సమయం పట్టింది. కాగా, కవిత అరెస్టును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. అరెస్టును సవాలు చేస్తూ కవిత తరపు న్యాయవాదులు శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. మరోవైపు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఈడీ ప్రత్యేక బృందం.. మధ్యాహ్నం 1.30 గంటలకు కవిత ఇంటికి చేరుకుంది. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా నేతృత్వంలో 12 మంది అధికారుల ప్రత్యేక బృందంలో ఇద్దరు మహిళా అధికారులు ఉన్నారు. కవితతోపాటు ఇంట్లో ఉన్న సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఈడీ అధికారులు.. కేంద్ర బలగాల సహాయంతో గేటు వద్ద పహారా ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న కవిత తరఫు న్యాయవాదులు అక్కడికి వచ్చి.. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారు అడ్డుకున్నారు. కాగా, ఈడీ అధికారుల రాకను ఏమాత్రం ఊహించని కవిత.. ఒకింత షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత తేరుకుని దర్యాప్తు అధికారులకు సహకరించారు. వారి సూచన మేరకు తాను ఉపయోగిస్తున్న రెండు సెల్‌ఫోన్లను అప్పగించారు. ఈడీ బృందం అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సుమారు నాలుగు గంటలపాటు ఈడీ అధికారులు తనిఖీలు, విచారణ నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5.20 నిమిషాలకు కవితను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరింగ్ కోణంలో పీఎంఎల్ఏ యాక్ట్ ప్రకారం కవితను అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్.. అరెస్ట్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఈసీఐఆర్/హెచ్ఐయూ – 2/14/2022లో మనీలాండరింగ్ అభియోగాలపై అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.

మొత్తం కారణాలు పొందుపరిచిన 14 పేజీలను కవిత భర్త అనిల్‌కుమార్‌కు ఈడీ అధికారులు అందజేశారు. కవిత అరెస్టును ధ్రువీకరిస్తూ ఈడీ సిబ్బంది ఇంటి గేటు వద్దకు వచ్చి చెప్పివెళ్లడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కవిత అరెస్ట్ సమయంలో ఆమె సోదరుడు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆమె నివాసంలోనే ఉన్నారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని కేటీఆర్ ఈడీ అధికారుల్ని ప్రశ్నించారు. ఈడీ అధికారిణి భానుప్రియ మీనా తనిఖీలు పూర్తయినట్లు చెప్పారని, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని, ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ చేస్తే... చట్టప్రకారం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈడీ అధికారుల్ని కేటీఆర్ హెచ్చరించారు. ఈరోజు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచేందుకు అవకాశం లేదంటూనే.. అరెస్టు అని చెప్పడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఉద్దేశ పూర్వకంగానే ఈడీ అధికారులు శుక్రవారం వచ్చారని, ఇది సరికాదని అన్నారు. సోదాలు ముగిసిన తర్వాత కూడా కుటుంబసభ్యులను ఇంట్లోకి రావద్దంటూ హుకుం జారీ చేయడమేంటని అధికారులను ప్రశ్నించారు. పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులను ఇంటి లోపలికి రానివ్వకపోవడంతో స్థానిక పోలీసులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాసనమండలి అధికారులకు సమాచారమిచ్చి..

కవిత ఎమ్మెల్సీ కావడంతో ఆమె అరెస్ట్ సమాచారాన్ని ఈడీ అధికారులు శాసనమండలి అధికారులకు చేరవేసినట్లు తెలిసింది. సాయత్రం 7.10 గంటలకు కవితను తన నివాసం నుంచి ఆమె సొంత వాహనంలోనే పోలీస్ కాన్వాయ్‌తో శంషాబాద్ విమానాశ్రయానికి తీసుకెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తీసుకెళ్లారు. కాగా, కవితను విమానాశ్రయానికి తరలించే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు స్వల్ప లాఠీచార్జీ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. పార్టీ శ్రేణులకు కవిత విక్టరీ సింబల్, పిడికిలి చూపించారు. వాహనంలో ఈడీ అధికారులతోపాటు కవిత భర్త అనిల్‌కుమార్ ఉన్నారు. విమానాశ్రయంలోనూ భర్తతో కవిత కొంత సమయం మాట్లాడారు.

పంచనామాలో పేర్కొన్న అంశాలివే..

కవిత అరెస్ట్ సమయంలో పంచనామాలో ఈడీ అధికారులు పూర్తి వివరాలు పొందుపరిచారు. బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఇద్దరు అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. మనీలాండరింగ్ యాక్ట్ –2002 ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కవితకు వివరించారు. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్.హెచ్.జోగేందర్, సుమిత్ గోయల్, ఇతర ఈడీ అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. అప్పటికే ఇంట్లో ఉన్న కవితకు తమను తాము ఈడీ అధికారులుగా పరిచయం చేసుకుని సెర్చ్ వారెంట్ చూపించారు. ఆమె నుంచి అనుమతి సంతకం తీసుకున్న అనంతరం తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రారంభమైన తనిఖీలు సాయంత్రం 6.45 గంటలకు ముగిశాయి. తనిఖీల్లో భాగంగా కవిత నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్ట్ చేశారు. కాగా, సాయంత్రం 6గంటల ప్రాంతంలో కవిత సోదరుడు, న్యాయవాదులుగా చెప్పుకొంటూ సుమారు 20మంది చట్టవిరుద్ధంగా ఇంట్లోకి ప్రవేశించారని పంచనామాలో పేర్కొన్నారు. వారి గుర్తింపు కార్డులు చూపించాలని కోరగా.. వాగ్వాదానికి దిగారని తెలిపారు.

**బీజేపీ పాలనలో ప్రత్యర్థులపై కక్షసాధింపు: కేటీఆర్**

పదేళ్ల బీజేపీ పాలనలో రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యల కోసం అధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగపరచడం సాధారణంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో ఆరోపించారు. కవిత అరెస్టు విషయం కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఈడీ వ్యవహరించిన తీరు, ప్రదర్శించిన తొందరపాటు చర్యలకు సుప్రీంకోర్టులో సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. కచ్చితంగా ఈ నెల 19న జరిగే సుప్రీంకోర్టు విచారణలో ఈ అంశం పరిగణనలోకి వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈడీ స్వయంగా సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని (అండర్ టేకింగ్) తుంగలో తొక్కిందని, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఈడీ అధికారులు కవితను ఢిల్లీకి తరలించిన నేపథ్యంలో.. కేటీఆర్ శుక్రవారం రాత్రి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కాగా, కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో.. ఈడీ అధికారులు చెప్పలేదని.. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా.. ఎన్నికల ముందు అరెస్టులేంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు.

**బీఆర్ఎస్ ముఖ్యులతో కేసీఆర్ భేటీ**

కవిత అరెస్టు నేపథ్యంలో ఏం చేద్దాం? అంటూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్యులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ అయ్యారు. నందినగర్‌లోని తన నివాసంలో హరీశ్ రావు, కేటీఆర్, సంతోషకుమార్‌తోపాటు ఒకరిద్దరు ఇతర నేతలతో సమావేశమయ్యారు. తదుపరి చర్యలపై వారితో చర్చించినట్లు తెలుస్తోంది.

## పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం

(మొదటి పేజీ తరువాయి..)

అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు.

## కవిత అరెస్ట్–ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

**– ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు**

**– ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్**

కెరటం న్యూస్, హైదరాబాద్–మార్చి15:

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఇంట్లోకి వెళ్లిన హరీష్ రావు, కేటీఆర్ అధికారులతో వాదనకు దిగారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు తెలిపి ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారంటూ నిలదీశారు. అధికారులు కోర్టుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ కావడంతో ఆమె ఇంటి దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కవిత ఇంటి ముందు బీఆర్ఎస్ శ్రేణుల నిరసనకు దిగడంతో భారీగా పోలీసులు మోహరించారు. కవిత ఇంటికి కేటీఆర్, హరీష్‌రావు చేరుకున్నారు. రాత్రి 8.45 నిమిషాలకు కవితను ఢిల్లీకి తరలించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కవిత నివాసం వద్ద నిరసనకు దిగిన ఆమె అనుచరులు బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈడీ ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. చట్టానికి వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తోంది. రాజకీయంగా కేసీఆర్, భారాసను బలి చేయడానికి నరేంద్రమోదీ కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారు. ఇదో విఫలప్రయత్నం. ఎట్టి పరిస్థితుల్లో మా పార్టీ నేతలు ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు. దీనిపై ప్రజాక్షేత్రంలో రాజకీయంగానే ఎదుర్కొంటాం. చట్ట పరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ఎమ్మెల్సీ కవితకు భారాస పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని మాజీ మంత్రి, భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కేసు కోర్టులో ఉండగా.. దాడులు ఎలా చేస్తారంటూ బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాది సోమ భరత్ కుమార్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కవిత కేసు పెండింగ్‌లో ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ అధికారులు కవిత ఇంటికి ఎలా వస్తారు?. ఢిల్లీ నుంచి ఈడి అధికారులు ఇలా రావడం కరెక్ట్ కాదు. ఎలాంటి చర్యలు తీసుకోమని కోర్టులో ఈడీ చెప్పింది. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత కేసు విచారణ ఉందని తెలిపారు.

# ఈ ఏడాది తునికాకు సేకరణ లేనట్లేనా ?

- తునికాకు ప్రూనింగ్ చెయ్యవలిసిన సమయం దాటిపోతున్నా ఇంకా పూర్తికాని టెండర్లు
- ఆదివాసి గిరిజనలు పేదలకు అదాయానిచ్చే తునికాకు సేకరణ పై ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం
- ఏజెన్సీలో కమ్యూనిస్టుల పోరాటాలు తగ్గడము తునికాకు టెండర్లు ఆలస్యానికి ఒక కారణమా ?



**కెరటం న్యూస్ మార్చి 14 దుమ్ముగూడెం**

తునికాకు సేకరణకు పెట్టింది పేరు ఏజెన్సీ ప్రాంతం. నాణ్యమైన ఖరీదైన తునికాకుకి కేరాఫ్ గా భద్రాచలం ఏజెన్సీ నిలుస్తుంది. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వ్యవసాయ పనులు. తర్వాత ప్రధానంగా ఆదాయం ఇచ్చేది తునికాకు సేకరణ తునికాకు సేకరణ ద్వారా ఒక్కో కుటుంబ%శీ% సుమారుగా పదివేల రూపాయలు నుండి 30 , 40 వేల రూపాయలు ఆదాయం పొందుతుంటారు ఏజెన్సీ ప్రాంతాలలో గతంలో వ్యవసాయం అభివృద్ధి చెందని రోజులలో కేవలం వర్షాధార పంటలతోనే వ్యవసాయం సాగవుతుండేది అలాంటి పరిస్థితులలో ఈ తునికాకు సేకరణననే ఏజెన్సీ ప్రాంత ప్రజలు రెండవ పంటగా భావించేవారు తునికాకు సేకరణ ద్వారా వచ్చే ఆదాయంతో ఆ రోజుల్లో కుటుంబాలను పోషించడమే కాకుండా శుభకార్యాలు, వివాహాలు కూడా జరిగేదవి అంటే ఏజెన్సీ ప్రాంత ఆదివాసి గిరిజన ప్రజలకు పేద బలహీన వర్గాల ప్రజలకు ఈ తునికాకు సేకరణ ద్వారా వచ్చే ఆదాయం.ఎంతలా ఉపయోగ పడేదో అర్థం చేసుకోవచ్చు ఇంతటి ప్రాముఖ్యత గల తునికాకు సేకరణ పై ప్రభుత్వం , అటవీ శాఖ అధికారులు అలసత్వంతో తునికాకు సేకరణ ఏడాదికి ఏడాదికి ప్రశ్నార్థకమవుతుంది ఇప్పటికే ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో అనేకచోట్ల టునికాకు కల్లాలనుఎత్తి వేశారు సాధారణంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నవంబర్ మాసాలలో తునికాకు టెండర్లు పూర్తి చేయవలసి ఉంటుంది దీంతో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు జనవరి నెలలో టెండర్లు దక్కించుకున్న యూనిట్లలో పర్యటించి తునికి మండకొట్టు పనులు చేపట్టడం కోసం తగిన సిబ్బందిని నియమించుకుని తగిన ఏర్పాట్లు చేసుకుంటారు ఫిబ్రవరి మొదటి , రెండవ వారాలలో తునికి మండ కొడతారు.తూనికి మండ కొట్టిన స్థానంలో కొత్తగా ఆకు చుగురిస్తుంది చుగురించిన ఆకు పెద్దగా పెరిగి మృదువుగా మారడానికి సుమారు 40 నుండి 50 రోజులవరకు సమయం పడుతుంది ఈ తరుణంలో ఏప్రిల్ నెలలో తునికాకు సేకరణ ప్రారంభిస్తారు ఇదంతా జరగాలంటే తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ అధికారు లు సేకరణకు సంబంధించిన ప్రక్రియ క్రమం తప్పకుండా చేయవలసి ఉంది కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అలాంటి ఆనవాలు కనిపించడం లేదు భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో భద్రాచలం దుమ్ముగూడెం చర్ల అటవీ రేంజి పరిధిలో భద్రాచలం దుమ్ముగూడెం దేవరపల్లి చర్ల యూనిట్లు ఉండగా ఈ యూనిట్లలో ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యి తునికి మండ కొట్టడం పని పూర్తి చేయవలసిన సమయం దాటిపోతుంది కానీ అటవీ శాఖ అధికారులు ఇంతవరకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయలేదు సమయం మించితే ఈ తునికాకు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రానట్లేనని భావించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది భద్రాచలం అటవీ ప్రాంతంలో దొరికకే బీడీ ఆకు చాలా నాణ్యతతో ఉంటుందని అందుకే అన్ని ప్రాంతాల కన్నా ఈ ప్రాంతంలో తునికాకు టెండర్లు దక్కించుకోవాలని కాంట్రాక్టర్లు పోటీ పడుతుంటారు ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ జరిగితే ప్రత్యక్షంగా ఆకు కోసే గిరిజన పేద బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా మేలు జరగనుండగా ప్రభుత్వానికి కూడా కోట్ల రూపాయల ఆదాయం ఈ బీడీ.ఆకు తెచ్చిపెడుతుంది మరోపక్క సేకరణ చేసిన కార్మికులకు ప్రభుత్వం బీడీ. ఆకు అమ్మగా వచ్చిన లాబాలతో బోనస్ రూపంలో కూడా వేలు , లక్షల రూపాయలు ఆదాయం పొందుతరంటే అతి సోయొక్తి కాదు ఇంతేకాక తునికాకు కాంట్రాక్టర్ల కింద పనిచేసే సిబ్బంది గిరధావర్లు. కల్లేదారులు, వాచర్లు వివిధ విభాగాలను పనిచేసే వారికి పని దొరకడంతో పాటు తునికాకు సేకరణ అనంతరం తుని కాకు కట్ట తిప్పుడు, కట్టలు కుచ్చులుగా పెట్టడం కట్టలను తడపడం భర్తీ చేసి సంచులు నింపడం ఇలా తునికాకు సేకరణ అనుబంధ పనులు మరెన్నో స్థానిక ప్రజలకు పనులు కల్పిస్తుంటాయి సేకరించిన నిల్వ ఉంచిన తునికాకుని టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఫ్యాక్టరీలకు తరలించడానికి రవాణా రూపంలో లారీలకు, ఈ లారీలకు. తునికాకు బోరేలు లోడు చేయడానికి హమాలి కార్మికులకు ప్రత్యక్షంగా పని కల్పించబడుతుంది ఇంతటి ఆవశ్యతగల తునికాకు సేకరణ ప్రక్రియ పనిని ప్రభుత్వం అధికారులు పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు ఈ తునికాకు పూసే ఎత్తలేదు ప్రతి ఏటా క్రమం తప్పకుండా జరిగే ఈ తునికాకు సేకరణ పని అయినా ప్రభుత్వం అధికారులు ఎందుకింత అలసత్వం వహిస్తున్నారు అంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆదివాసీ సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రశ్నిస్తున్నాయి తునికాకు టెండర్లు పిలిచిన సమయంలో కాంట్రాక్టర్లు సకాలంలో టెండర్లు వేయడానికి ముందు రాని పక్షంలో గతంలో అనేకసార్లు ప్రభుత్వమే అటవీ శాఖ ద్వారా ఈ తునికాకు సేకరణ పనులు నిర్వహించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా తునికాకు సేకరణ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకునేది ఈ ఏడాది తునికాకు టెండర్లు ఆలస్యం అవుతున్న దరిమిలా తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా నైనా తునికాకు సేకరణ పనుల ప్రక్రియను చేపట్టడానికి ఎందుకు ముందుకు రావట్లేదని ఆదివాసి ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎంతో కొంత ఆర్థికంగా ఆదుకునే తునికాక సేకరణ పనులను ఇప్పటికైనా అధికారులు వెంటనే ప్రారంభించాలని. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఈ తునికాకు సేకరణ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఆర్థిక లబ్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఏజెన్సీలో కమ్యూనిస్టుల ప్రభావం తగ్గడం కూడా తునికాకు సేకరణ పనులు సకాలంలో ప్రారంభం కాకపోవడానికి ఒక కారణమా?**

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనాది కాలం నుండి తునికాకు సేకరణ పనులు జరుగుతూ ఈ ప్రాంత ప్రజలకు కాస్తో కోస్తో ఆర్థికంగా ఆదుకుంటుండగా కాలక్రమేనా ఈ తొలి కాపు సేకరణ పనులు క్రమేపీ తగ్గుతూ కుషించుకు పోతుండడానికి ఇటు ప్రభుత్వము అటు అధికారులు ఈ తనుకాకు సేకరణ పై సరైన రీతులు స్పందన చూపకపోవడానికి కమ్యూనిస్టు పార్టీల ప్రభావం తగ్గడం ఆ పార్టీల ఎమ్మెల్యేలు లేకపోవడం ఒక కారణమా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు గతంలో ముర్ల ఎర్రయ్య రెడ్డి , కుంజ బొజ్జీ సున్నం రాజయ్యల వరకు మారు 40 సంవత్సరాలు భద్రాచలం నియోజకవర్గం లో మార్క్సిస్ట్ ఎమ్మెల్యేలుగా గెలిచారు దీంతోపాటు సిపిఐ పార్టీ కూడా ఏజెన్సీ ప్రాంతంలో కొంత బలంగా ఉండేది దీంతో అటు అసెంబ్లీలో ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు తునికాకు సేకరణ పై తమ వాదనలు బలంగా వినిపిస్తూ ఉండగా ఇటు బయట ఎర్రజెండా పార్టీలు తమ పార్టీల ప్రజా సంఘాలు వందల వేలమంది తునకాకు కార్మికులతో జిల్లా ఉన్నతాధికారుల అటవీ శాఖ కార్యాలయాలను ముట్టడిస్తూ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఉండేవారు దీంతో ప్రభుత్వము అటవీ శాఖ అధికారులు అలసత్వం వదిలి సకాలంలో తునకాకు టెండర్ల పనిని పూర్తి చేస్తూ తునికాకు సేకరణ పనులు సజావుగా ప్రతి ఏటా జరిగేలా చర్యలు తీసుకునేవారు గత రెండు పర్యాయాలు చలం నియోజకవర్గం లో కమ్యూనిస్ట్ యేతర పార్టీలు అసెంబ్లీ స్థానాన్ని గెలుస్తూ వస్తున్నాయి దీంతో నియోజకవర్గ స్థాయిలో ఎర్రజెండా పార్టీల ప్రాబల్యం క్రమేపి తగ్గుతుండగా పోరాటాలు కూడా కొంత తగ్గుముఖం పట్టాయి ఈ క్రమంలోనే తునికాకు సేకరణ పై కూడా ఆ పార్టీల నుండి కేవలం పేపర్ ప్రకటనలు తప్ప తగినంతగా ముందస్తు పోరాటాలు నిర్వహించడం గాని ప్రభుత్వం అటవీ శాఖ అధికారులపై ఒత్తిడి తేవడం గాని జరగలేదు. ఇది కూడా తునికాకు సేకరణ పనుల టెండర్లు సకాలంలో పూర్తి కాకపోవడానికి నేటి వరకు ఆ పనుల కార్యరూపం దాల్చుకోవడానికి. ఇది ఒక కారణమని పలువురు విశ్లేషకులు చెప్పుకుంటున్న మాట .



## ఆర్టికల్ 13 ప్రకారం ఆదివాసులు సంస్కృతి సాంప్రదాయాలను
# పాటించినప్పుడే 5వ షెడ్యూల్ నీ కాపాడుకోగలం

**కెరటం న్యూస్ మార్చి 14 దుమ్ముగూడెం**

ఆర్టికల్ 13 ప్రకారం ఆదివాసులు తమకు తాముగా సంస్కృతి సాంప్రదాయాలను పాటించడం ద్వారా ఆదివాసీల హక్కులు ఐదవ షెడ్యూల్ ని కాపాడుకోగలుగుతామని గుజరాత్ ఆదివాసి ప్రతినిధులు అన్నారు కొత్తపల్లి లో సమ్మక్కసారలమ్మ కమ్యూనిటీ హాల్ లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కన్వీనర్ రేసు ఆదినారయణ మూర్తి అధ్వర్యంలో గురువారం ఆదీవాసీ హక్కులు,చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా గుజరాత్ నుండి వచ్చిన ఆదీవాసీ ప్రతినిధులు పాల్గొన్నారు ఆర్టికల్(13)ఆదీవాసీ హక్కులనుఎలా కాపాడగలదో వివరించారు. ఆర్టికల్ ప్రకారం ప్రభుత్వ అధికారులు ఆదీవాసీ గ్రామ పటేల్ అనుమతి లేకుండా గ్రామంలో ఎవరు ప్రవేశించే హక్కులేదని ఒకవేళ అనుమతితో ప్రవేశించినా గ్రామం నుండి సాయంత్రం లోగా బయటకు వెళ్ళిపోవాలని ఆర్టికల్ 13



చెబుతుందని వివరించారు. ఆదీవాసీ చట్టాల ప్రకారం గ్రామపంచాయితీ నిర్వహించే గ్రామసభ కంటే గ్రామ పటేల్ పెద్దమనుషులు,ఆదీవాసీ ప్రజలు నిర్వహించే గ్రామసభే ఆదీవాసీ హక్కులను కాపాడే అవకాశం ఉందని ,గ్రామ పంచాయితీలో నిర్వహించే గ్రామసభలో ఆదీవాసీలతోపాటు గిరిజనేతర ప్రజలు పాల్గొంటారు కాబట్టి ఆ గ్రామసభ ఆదీవాసీ హక్కులను కాపాడలేదని విశదీక రించారు. రాజ్యాంగం 1950 సంవత్సరం నుండి అమలులోకి వచ్చిందనీ. .కానీ ఆదీవాసీ పటేల్ వ్యవస్త తర తరాలనుండి ఆదీవాసీలు తమకుతాము ప్రత్యేకమైన నియమాలతో తమ గ్రామాలను తామే పాలించుకుంటున్నారని దీనినే ప్రభుత్వాలు నాన్ జ్యుడిష్యరీ గా వ్యవహరిస్తున్నారని వివరించారు.ఆదీవాసీ సంస్కృతిలో ఆదీవాసీపాలన ప్రకారమే మనం ఈ దేశానికి హక్కుదారులమైనామని తెలిపారు భవిష్య తరాలు 13ఆర్టికల్ గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుజరాత్ ఆదీవాసీ ప్రతినిధులతో పాటు జాతీయ ఆదీవాసీ సంస్కృతి సమితి నాయకులు రేసు కళ్యాణ్,ఏవీఎస్పీ గ్రామ పటేళ్ళు కల్లూరిప్రసాద్,రేసు జానకయ్య,గ్రామపెద్దలు ముర్రం వీరభద్రం,ఇర్పా వీర్రాజు,కొర్సా వీరభద్రం,అపక శ్రీరాములు,కనితినారాయణ యువజన నాయకులు కనితి ముత్తయ్య,ఇర్పారాము మరియు గ్రామప్రజలుపాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



**కెరటం న్యూస్-నేలకొండపల్లి 15**

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం మండలంలోని పైనంపల్లి గ్రామం వద్ద జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి గ్రామానికి చెందిన సామల వెంకటరమణ భర్తతో కలిసి తమ బైక్ పై కోదాడ శుభకార్యానికి వెళ్లి వస్తున్నారు. పైనంపల్లి వద్దకు రాగానే బైక్ నడుపుతున్న ఆమె భర్త స్పీడు బ్రేకర్లు గమనించకపోవడంతో బైక్ స్కిడ్ కావడంతో ఇద్దరు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో భార్య సామల వెంకటరమణకు తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం తరలించారు.



## పోరాట యోధుడు కాన్షీరామ్ సాహెబ్.

**బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్**

**(కెరటం న్యూస్ మార్చి 15 దుమ్ముగూడెం)**

బహుజన రాజ్యాధికార సాధకులు,సామాజిక శాస్త్రవేత్త ,బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 90 వ జయంతి కార్యక్రమం దుమ్మగూడెం మండలం,దబ్బనూతల గ్రామంలో బిఎస్పీ మండల అద్యక్షుడు సరియం భీమ్ ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అథిది గా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికార.రుచిచూపించిన.పోరాటయోధుడని, ఎస్సీ,ఎస్టీ,బిసి,మత మైనారిటీ ప్రజలను చైతన్యం చేసి,రాజ్యాధికార కాంక్ష రగిలించి దేశంలోనే అతిపెద్దదైన ఉత్తర ప్రదేష్ రాష్ట్రానికి బెహన్ కుమారి మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ధీరుడని కొనియాడారు.కాన్షీరామ్ గారి స్ఫూర్తితో, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో కూడా అధికారాన్ని సాధిస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కోశాధికారి కొప్పుల నారాయణ,సొందే జానకి రావు. ,కల్లూరి బాలు,సోందే కృష్ణ, సొందే కరీం,జజ్జరి సుమన్, సొందే రామకృష్ణ పాల్గొన్నారు.

## నర్సాపురం ఏబిపిఎం ప్రవీణ్ కుమార్ రెడ్డినీ సన్మానించిన పోస్టల్ అధికారులు

**కెరటం న్యూస్ మార్చి 15 దుమ్ముగూడెం**



హాస్టల్ డిపార్ట్మెంట్ పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై హైదరాబాద్ హెచ్ఆర్ఓ యూనిట్ డివిజన్ లో ఎం టీఎస్ గా ప్రమోషన్ సాధించిన నర్సాపురం అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న వెంగాల ప్రవీణ్ కుమార్ రెడ్డి ని పోస్టల్ శాఖ అధికారులు సిబ్బంది శుక్రవారం దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఉన్న నరసాపురం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏ బి పి ఎం గా పనిచేస్తూ ప్రజలకు పోస్టల్ శాఖ ద్వారా విశేషంగాసేవలు అందించారని అన్నారు,2023లో జరిగిన ఎంటిఎస్ డిపార్ట్మెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణులై హైదరాబాద్ హెచ్ ఆర్ ఓ యూనిట్ డివిజన్ నందు ఎంటీఎస్ గా ప్రమోషన్ సాధించారని కొనియాడారు, ఈ సన్మాన కార్యక్రమంలో దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ ఎన్ ప్రసాద్ రెడ్డి, ఎం టి ఎస్ పూర్ణదుర్గ, మెయిల్ వర్సెస్ గోపాలరావు, దుర్గాప్రసాద్, లక్ష్మీనగరం ఏబిపిఎం వీర్రాజు, సీతారాంపురం బిపిఎం కోటిరెడ్డి, గంగోలు ఏబిపిఎం సాగర్, సీతారాంపురం ఏబిపిఎం శ్రీను. పలు జిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

- ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డి సుజాత

**కెరటం న్యూస్-నేలకొండపల్లి 15**

విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు డి సుజాత అన్నారు. నేడు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల కామర్స్ విభాగం, కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు వినియోగ దారుల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.పరంజ్యోతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో చైతన్యవంతమై వినియోగదారుల హక్కులతో పాటు,



మార్కెట్ మోసాలు, వివాదాల పరిష్కార వేదికల గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కామర్స్ విభాగం ఇన్చార్జ్ డాక్టర్ యన్. మాధవరావు, డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్, అధ్యాపకులు జానకి రామారావు, డాక్టర్ బి. నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, డాక్టర్ పి.అనిత , మాధవి, కోటమ్మ, డాక్టర్ ఆర్. వెంకటరాజం, అప్పారావు, కుమారి వాణి విద్యార్థులు పాల్గొన్నారు.



## డీసీసీబీ ప్రత్యేక సమావేశం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర అధ్యక్షతన ఈరోజు 124వ మహాజనసభ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం టీఎస్ ప్రసాద్ సమావేశ మందిరం నందు జరిగినది. ఈ మహాజనసభ నందు గత మహాజనసభ తీర్మానాలను ధ్రువీకరించి గత అర్ధ సంవత్సరపు నివేదికను ఆమోదించారు. ఆర్థిక సంవత్సరము 2024 25నకు అంచనా బడ్జెట్ ఆమోదించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సంఘములకు అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంక్ బైలాను సవరించి ఆమోదించినారు. ఇట్టి మహాజనసభ లో ప్రవేశపెట్టినటువంటి విషయములను, తీర్మానం లను మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ అబిద్ ఉర్ రెహమాన్, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు, సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తూరుబాక ఇసుక ర్యాంపులో
# లూటీ అవుతున్న ప్రజా సంపద

**సిపిఐఎంఎల్ ప్రజాపందా పార్టీ**

**కెరటం న్యూస్ మార్చి 15 దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండల పరిధి తూరిబాక వద్ద గోదావరి నదిలో గల ఇసుక రిచ్ లో కాలపరిమితి పూర్తి అయిన కోట్ల రూపాయల ఇసుక ప్రజాధనం లూటీ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ ఆరోపించింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మి నగరంలో శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ తురిబాక ర్యాంపు లో అనుమతులు పూర్తయి చాలా రోజులు అవుతున్నప్పటికీ ఇంకా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని అన్నారు కాల పరిమితి అయిపోయిన ర్యాంపు ఏ విధంగా కొనసాగుతుందని ప్రశ్నించారు అనుమతికి మించిన ఇసుకను డంపు చేశారని జీరో బండ్ల ద్వారా అక్రమంగా ఆ ఇసుకను తరలిస్తున్నారని అన్నారు డంపు పాయింటు ఒక చోట అనుమతి మరి చోట ఉంటే అదనంగా రెండు చోట్ల డంపింగ్ల పాయింట్లు ఏర్పాటు చేసారని అన్నారు ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు టిఎస్ఎండిసి మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం సోచనీయమని అన్నారు మండలంలో గృహ నిర్మాణాలకు ఇతరత్రా అవసరాలకు ఒకటి రెండు ట్రక్కుల ఇసుకనీ రైతులు బడుగు బలహీన వర్గాల ప్రజలు తరలిస్తుంటే వెంటనే స్పందించి ట్రాక్టర్లను చీజ్ చేసి కేసులు పెట్టే మండల రెవెన్యూ అధికారులు లారీలకు లారీల కోట్ల రూపాయలు విలువచేసే ఇసుక అక్రమంగా తరలి వెళ్తుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు ఈ



ర్యాంపుకు సంబంధించినటువంటి అన్ని అనుమతులు వాటికి సంబంధించినటువంటి వివరాలను బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండా చరణ్,మునిగల శివ, భద్రం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం : ఎంపీ రవిచంద్ర




## లోకసభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే అరెస్టు : ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా రేపో ఎల్లుండో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో..ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తెలంగాణ ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్య బట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎంఎల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం పై చట్టసభల్లోన్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు.

### కురవి మండల యాదవ సంఘం అధ్యక్షులుగా జంగిలి

# హరిప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

ఈ రోజు కురవి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ కురవి మండల నూతన అధ్యక్షులుగా జంగిలి హరిప్రసాద్ యాదవ్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా పడాల మల్లయ్య యాదవ్ ను కురవి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ మాట్లాతూ,యాదవ జాతి కోసం పోరాడ వలసిన అవసరం ప్రతి ఒక్క యాదవులపై ఉన్నది, యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి,ఐక్యమత్యం తోనే మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని కురవి మండల కేంద్రం లో యాదవ సంఘం భవనం ఏర్పాటు చేయాలని అలాగే యాదవ రాజ్యాధికారం కోసం మీ వంతు కృషి చేయాలని మన బానిసత్వాన్ని మనమే వదులుకోవాలని మన హక్కుల కొరకు మన శక్తినంత కూడ కొట్టుకొని పోరాడాలని ఓ యాదవ యువత మేలుకో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓట్లు వేయడమే కాదు పోటీలో పాల్గొని రాజకీయాల్లో మార్పుకు కృషి చేయాలని రాజు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ %యూఖీ% జిల్లా అధ్యక్షులు రాకేష్ యాదవ్ మానుకోట పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవి యాదవ్ కురవి మండల ప్రధాన కార్యదర్శి నద్దునూరి లింగయ్య యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎల్లావుల ఉపేందర్ యాదవ్ ఉపాధ్యక్షులు కొండా లింగన్న యాదవ్ కోశాధికారి బెంగురీ భద్రయ్య యాదవ్ కార్యదర్శిగా గజ్జి భిక్షం ప్రచార కార్యదర్శి అవిరాబోయిన వీరన్న యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ గా సురేష్ యాదవ్ గౌరవ సభ్యులు ఉపేందర్ యాదవ్ ఎర్రబల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసన బంద్‌ని విజయవంతం చెయ్యండి



## మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

భారత జాగృతి వ్యవస్థపాక అధ్యక్షరాలు , తెలంగాణ ఉద్యమ నాయకురాలు మరియు శాసనమండలి సభ్యురాలు శ్రీమతి . కల్వకుంట్ల కవిత గారి గృహములో 4 గంటల పాటుడిల్లీ లిక్కర్ స్కాం పేరిట ఈడి మరియు ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు జరిపి , అరెస్ట్ చేసి ఢిల్లీ కి తరలించుట జరిగినది . ఈడి అధికారులు శ్రీమతి కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్ట్ లో వేసిన కేసులో కవిత ని అరెస్ట్ చేయబోము అని హామీ ఇచ్చి చట్ట విరుద్ధముగా శని, ఆదివారాలలో కోర్ట్ సెలవులను దృష్టిలో పెట్టుకొని న్యాయసహాయం కూడా పొందకూడదనే దురద్దేశం తో అరెస్ట్ చేయడం జరిగిందని శ్రీమతి కవిత అరెస్ట్ ను ఖండిస్తూ , మన బిఆర్ఎస్ పార్టీ పార్టీ కేంద్ర కమిటి రేపు తెలంగాణ బందుకు పిలుపు ఇవ్వడంతో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ గారి సూచనలు మేరకు గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ పార్టీ శ్రేణులను ఎక్కడి వారు అక్కడ తమ తమ గ్రామాలలో , మండల కేంద్ర వ్యాప్తంగా బందును విజయవంతం చేయాలని కోరారు..

# మార్చి 28న జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం మార్చి 15 న జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో 2023 -24 సంవత్సరాల బడ్జెట్ ని ప్రవేశపెట్టి ఆమోదించారు. 2024-25 నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం కోసం ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారి గా మారగాని శ్రీనివాసరావు , సహాయ ఎన్నికల అధికారులు గా కూరపాటి శేఖర్ రాజు , రాయల పావెల్ ను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసారు. ఈ నెల తేదీ 18 నుండి 20 వరకు నామినేషన్లు స్వీకరణ, 21న నామినేషన్లు పరిశీలన, 22 తేదిన నామినేషన్ల ఉపసంహరణలు, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. 28- 03-2024 న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్లు లెక్కింపు మరియూ ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు.



# మహాదేవపురంలో ఇసుక అక్రమ రవాణా

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కూపన్ లు ఒక చోట ఇసుకను వేరే చోట నుండి తోలకం. అధికారులు పోలీసులు కళ్ళు కప్పి మాయజాలం సృష్టిస్తున్న ఇసుక అక్రమార్కులు. అసలే నీటికి కటకట విపరీతంగా ఇసుకను తోడటంతో భూగర్భ జలాలు ఇంకిపోయి మంచినీటికి అల్లాడిపోయే పరిస్థితి. అధికారులు పోలీసులు కలగజేసుకొని ఇసుక అక్రమార్కుల ఆట కట్టించకపోతే ఎన్నో దుష్ఫలితాలు ఏర్పడే ప్రమాదం ఉందని ప్రాంత ప్రజలనుకుంటున్నారు.

# జర్నలిస్టు ముఖేష్‌కు అండగా నిలుస్తాం

## టివిబిజెఏ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**



జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్ తెలిపారు.గురువారం మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున జర్నలిస్ట్ ముఖేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీని వాస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులు సరైనవి కావని సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను, చట్టాలను కల్పించబడ్డాయని వాటిని సరైన రీతి లో వినియోగించుకుని సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. జర్నలిస్టు ముఖేష్ పై జరిగిన దాడిని ప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నామని, న్యాయ పోరాటంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున ముఖేష్ కు అండగా నిలు స్తామని తెలిపారు.విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు బం దోజు ఉపేంద్రా చారి మాట్లాడుతూ జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని న్యాయపోరాటంలో ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, అనుపోజు పూర్ణచంద్ర రావు, ఎర్రోజు అశోక్, జుజ్జూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# 9 కిలోల గంజాయి పట్టివేత

## మధిర ఎక్సేంజ్ సీఐ జంపాల రామ్మూర్తి వెల్లడి

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఓవైపు తెలంగాణలో ఎన్నికల హడావిడి నడుస్తుంటే మరోవైపు గంజాయి స్మగ్లర్లు సైలెంట్‌గా తమ పని తాము కానిచ్చేస్తున్నారు. ఏమాత్రం భయం లేకుండా స్మగ్లర్లు.. లక్షలు విలువైన గంజాయిని బోర్డర్ దాటించేస్తున్నారు. ఈ క్రమంలోనే..మధిర - ఖమ్మం రైల్వే కోణార్క్ ఎక్స్ప్రెస్ లో తరలిస్తుండగా తనిఖీల్లో ఏకంగా 9 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ. 2.5 లక్షల వరకు ఉండొచ్చన్నారు పోలీసులు జె. రామ్మూర్తి ప్రొహిబిషన్ %డ% ఎక్సైంజి ఇన్స్పెక్టర్ సిబ్బంది ముస్తఫా, సబ్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రెడ్డి, గోపయ్య, లాలూ ,నాగరాజు, రియాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంపీ మాలోత్ కవిత గెలుపు కోసం కృషి చేయాలి :

# మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**



గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్‌బిసభ్యులుకవిత మాలోత్ గెలుపు కోసం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని, అందరికీ అందుబాటులో ఉంటు, మన సమస్యలపై పార్లమెంటులో గళ మెత్తె మాట్లాడే నాయకురాలు మాలోత్ కవిత కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు..అనంతరం..ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ పెద్ద ఎత్తున సమావేశానికి హాజరైన కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకుని దేశంలోనే నంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత శ్రీ కేసీఆర్ గారిది అని గుర్తు చేశారు,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా భారాస పార్టీకి ఓటు వేసి మన హక్కుల కొరకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకకు తోడుగా నిలవాలని విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి సంక్షేమ పథకాలు అమలు చేయించడానికి మీ తరపున పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీని (తనను) గెలిపించాలని కోరారు.నాకు గార్ల మండలంలో ప్రతి ఒక్క మనిషితో ఆత్మీయ సంబంధం ఉందని, ప్రతి ఒక్కరు వారి ఇంటి అడబిడ్డలగా నన్ను ఆదరిస్తున్నారని ,ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలని నన్ను మీరూ అందరూ ఆశీర్వదించాలని వారిని కోరారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలను దాదాపుగా పేరు పెట్టి పిలిచే అంత సన్నిహిత్యం నాకు ఉందని గుర్తు చేశారు.ప్రతి సారి ఎన్నికలు రాగానే ఎదో పొలిటికల్ టూరిస్టులాగ వచ్చి ,ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్ వెళ్ళిపోయే వారిని నమ్మి మోసపోకండి అని ప్రజలను కోరారు,ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్‌జడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు బుడిగ మురళి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఉప సర్పంచులు , వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు,పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు...

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూబాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పుల్లఖండం భద్రకాళికి నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కోశాధ్యక్షులు పుల్లఖండం రమేష్, దాల్ మిల్ శాఖ ఈసీ సభ్యులు పుల్లఖండం సురేష్ తల్లిగారు పుల్లఖండం భద్రకాళి (82) శివైక్యం చెందినారు. శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరసింహారావు ( జీ వై నరేష్ )గారు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షులు తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ సభ్యులు కైలాసపు వేణుగోపాలరావు, పాయల నాగేశ్వరరావు, నేరెళ్ల శేషగిరిరావు, విడాల శ్రీనివాసరావు, జనరల్ కార్యవర్గ సభ్యులు కమర్తపు మురళి, దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేసినారు.

### భరత్ విద్యా సంస్థలలో ఘనంగా 10 తరగతి

# విద్యార్థుల ప్రత్యేక సరస్వతి పూజ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**





ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్,మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...18వ తేదీ నుండి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని ఆశీర్వదించి విద్యార్థులకు హాల్ టికెట్లని అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి,నాగరాజు, అజీమ్,పాషా,గణేష్,రమేష్,హెప్సిభా,కే.శశికళ,రాజేశ్వరి,పద్మ,రాజ్యలక్ష్మి,స్వాతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు వరం డిజిటల్ లైబ్రరీ

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జగ్జీవన్ కుమార్

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి**



శుక్రవారం ఖమ్మం జిల్లా కోర్టులో ఉదయం 10 గంటలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జగ్జీవన్ కుమార్ చేతుల మీదుగా డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ అనేది న్యాయవాదులకు వరం లాంటిదని, కోర్టులో డిజిటల్ లైబ్రరీ ఉండడం వల్ల న్యాయవాదులు ఇంటర్నెట్ సాయంతో జడ్జిమెంట్లు, సైటేషన్స్ , పలు ఇతర ఆన్లైన్ అవసరాలకు న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేసినందుకు గాను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాలకృష్ణారావు, గ్రంథాలయ కార్యదర్శి గాజుల అమర్నాథ్ , మరియు బార్ కార్యవర్గాన్ని జిల్లా న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ప్రదాన కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య, ఉపాధ్యాక్షుడు మాధిరాజు లక్ష్మీ నారాయణ, కోశాధికారి ఎం.జె.ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ విజయ రాఘవ, మహిళా ప్రతినిధి కె.వి వి.లక్ష్మీ, బార్ కార్యవర్గ సభ్యులు సింగం జనార్ధన్, ఇందిర, అరుణ ,సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.